


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 06 జూన్ 2025 పేజీలు 06


### భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

## భూసమస్యల పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహాశిల్దార్ కృష్ణ, సి.ఐ. లతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాల్లో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు, నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని పెర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. మహేందర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని అందించడం జరుగుతుందని తెలిపారు గ్రామంలోని లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇంటిని పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,జూన్05,సూర్య మేజర్ న్యూస్**

ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



### రేషన్ కార్డుదారులు 3 నెలల రేషన్ సన్నబియ్యం తీసుకోండి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్05,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని రేషన్ కార్డుదారులు 3 నెలల బియ్యం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల 5, 8 నంబర్లు గల చౌకధరల దుకాణాలను సందర్శించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యంను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ఈ-పాస్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో మండల తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌరసంబంధాల అధికారి పర్యవేక్షిస్తారని, బియ్యం నిల్వలు అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించినట్లయితే వెంటనే సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



**ఆసిఫాబాద్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూమి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండలం పార్ది గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ సమస్యలను సత్వరమే పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని, రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీల వారిగా రిజిస్టర్లు నమోదు చేసి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని సాండ్ గాం గ్రామంలోని దుబ్బగూడ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొరుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు అదనపు బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం తక్కువ వచ్చిన దాన్ని వెంటనే తూకం వేయాలని, ఎలాంటి జాప్యం చేయకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ ప్రమోద్, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, రెవెన్యూ అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చెట్లు మనకు నీడను, ఆక్సిజన్ను అందించడంతోపాటుపర్యావరణసమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలుఆక్సిజన్కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందనిఅన్నారు. కాలుష్యం పెరుగు తున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకుగురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి.

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ అశిష్ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓలతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను



పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీరాజ్, మున్సిపల్, అటవీ, అబ్కారీ, నీటి పారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గౌడ కులస్తులు లబ్ది పొందే విధంగా చెరువు గట్లు, కెనాల్, ఇతర అవసరమైన ప్రాంతాలలో ఈత, తాటి మొక్కలు నాటాలని, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి వండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహారీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్. ఆర్. పోడు భూములు, షెడ్యూల్డ్ తెగలు అటవీ శాఖ మధ్య వివాదాస్పద భూములలో జాతీయ వెదురు పథకం



క్రింద వెదురు మొక్కలను నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతులకు, అటవీ శాఖకు లాభదాయకమని తెలిపారు. జాతీయ వెదురు పథకం క్రింద జిల్లాకు 50 ఎకరాలలో వెదురు మొక్కల పెంపకం లక్ష్యంగా కేటాయించడం జరిగిందని, ఎకరానికి 160 మొక్కలు నాటవచ్చని, 3 సంవత్సరాలలో చేతికి వస్తాయని, భూసారం పెంపొందించడానికి, ఆర్థికంగా లాభం పొందేందుకు ఈ పథకం లాభదాయకమని అన్నారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉ ద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**బెల్లంపల్లి, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:**

భూ సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి



నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహసిల్దార్ కృష్ణ, సిఐ లతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ వో ఆర చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జత పరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని పేర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణతో కలిసి హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. మహేందర్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇంటిని పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

---

## సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఎక్స లెన్స్ అవార్డు అందుకున్న సతీష్ కుమార్

**జన్నారం, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఎక్స లెన్స్ 2025 సంవత్సరంకు గాను జన్నారం మండలానికి చెందిన కస్తూరి సతీష్ బుధవారం హైదరాబాదులోనీ సూర్యలోక్ కాంప్లెక్స్ అబిడ్స్ లోనీ జి ఎస్ హెచ్ టి ఏ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో, సామాజిక రంగంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ డాక్టర్ ఎం.వి ప్రసాద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. విద్యారంగంలో విలక్షణంగా సేవలో అందిస్తున్న డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ ను గుర్తించి అతనికి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం చేయడం జరిగిందని చైర్మన్ ఎం.వి.ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు తమ సహజ ప్రతిభను, బలాలను గుర్తించేందుకు చేస్తున్న సేవలు అద్భుతమైనవని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న సతీష్ ను మండల ప్రజలు అభినందించారు.

## ఘనంగా ప్రపంచ పర్యవరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

**కాసిపేట, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యతలు దెబ్బతింటున్నాయని ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షించాలని అందులో భాగంగా జూన్ 5 పర్యవరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,మొక్కలు ఎక్కువగా పెట్టడం వల్ల మనం భవిష్యత్ తరాలకు మార్గం వేసిన వారుగా ఉంటామని బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ అన్నారు. ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆక్సిజన్ ను మనం కొనుక్కుంటున్నాము రానున్న రోజుల్లో పరిస్థితులు అంచనవేయడం సాధ్యం కాదని అన్నారు. ప్రతి రోజు మన జీవితం ప్లాస్టిక్ తోనే జీవన సాగిస్తున్నమని వాటికి ముగింపు ఇవ్వాలని అన్నారు.కె కె గ్రూపు ఏజెంట్ రాంబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు రసాయనాలతో ఉంటాయి కాబట్టి భూమిలో కలసిపోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని భూమి సమతుల్యతలు దెబ్బతింటున్నాయని అన్నారు.గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ గాలి,నీరు,భూమి కలుషితం చేస్తూ జీవరాసులను కనుమరుగుచేస్తున్నాము.పరిశ్రమ వల్ల వేడి,కాలుష్యం, కలుషిత వ్యర్థాల వల్ల మనుషులు కొత్తకొత్త వ్యాధుల బారిన పడుతున్నారు. మనం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణ వాయువుతో పాటు




ఫలాలను, కలపను అందిస్తుందని మన గనిలో అప్పుడు మొక్కలు పెట్టడం వల్ల ఎంతో అహ్లాదాన్ని ఇస్తున్నామని మేనేజర్ భూశంకరయ్య అన్నారు అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం,గని ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. కాసిపేట గనిలో పర్యావరణన్ని కాపాడుతున్న ఉద్యోగులకు ప్రోత్సహక బహుమతులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ,గ్రూప్ ఇంజనీర్ రాం ప్రసాద్, రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి జీషాన్,అండర్ మేనేకర్ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

### అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా

## పట్టిష్టమైన చర్యలు చేపట్టాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**ఆదిలాబాద్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

మహారాష్ట్రతో సరిహద్దులో ఉన్న భీంపూర్ మండల పోలీస్ స్టేషన్ గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న బక్రీద్ పండగ సందర్భంగా అప్రమత్తమై ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. జైనథ్ మండలం పిప్పర్ వాడ చెక్పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీలించి, చెక్పోస్ట్ గుండా అక్రమంగా పశు వుల రవాణా జరగకుండా నిరోధించాలని, 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో బక్రీద్ సందర్భంగా ఎనిమిది చెక్పోస్టులను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్లకు ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధులై ఉండాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీసు యంత్రాంగం డయల్ 100 ద్వారా అందుబాటులో ఉంటుందని తెలియజేయాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని, గ్రామాలలో గంజాయి, దేశి దారు, పశువుల అక్రమ రవాణా ఇసుక అక్రమ రవాణా లాంటివి జరగకుండా పటిష్టమైన గస్తీ నిర్వహిస్తూ అరికట్టాలని సూచించారు. విధులలో ఉన్న పోలీసు సిబ్బందికి ఆటంకపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను గుర్తించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు పట్ల క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, బీన్పూర్ ఎస్సై బి పీర్ సింగ్ నాయక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.బెల్లంపల్లి 19వ వార్డులో వనమహోత్సవ కార్యక్రమం...

### - పట్టణ ప్రజలందరూ ప్రతి వార్డులో మొక్కలు నాటాలి

### - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు.

**బెల్లంపల్లి, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భాగంగా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులోని బెల్లంపల్లి బస్తీ పార్క్ లో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 19 వార్డులోని పార్కులో మొక్కలు నాటామని దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించి ప్రతి వార్డులో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా అధికారులు, టీఎంసీ దుర్గయ్య, సిఈఓ కిషోర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా పార్క్ లో చెత్తా చేదారం ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా ఏరిపారేసిన మున్సిపల్ కమిషనర్ అధికారులు సిబ్బంది మెప్మా సిబ్బంది..

# పర్యావరణ పరిరక్షణ తోనే సకల ప్రాణులకు మనుగడ

**శ్రీరాంపూర్ జూన్ 05 సూర్య మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ తోనే సకల ప్రాణుల మనుగడ కొనసాగుతుందని శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రపంచ



పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఆఫీసులో పర్యావరణ ప్రతిజ్ఞ చేయడం, చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సందేశాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిస్థితి పైనే మానవ జాతి మనుగడ ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జీవకోటి ప్రాణాధారమైన ఆక్సిజన్, పర్యావరణాన్ని మనం ఎంత కాపాడితే అంత మనకు లభిస్తుందని గుర్తు చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో పర్యావరణాన్ని రక్షించడానికి అనేక మొక్కలు నాటడం, వాటి పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జీఎం బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు కె. కిరణ్ కుమార్, ఓసిపి పిఓ టి. శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స,డిజీఎంలు( సివిల్) ఆనంద్ కుమార్ ,( లా) శిరీష రెడ్డి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, పిఎం రాజేశ్వర్, స్ట్రాట కంట్రోల్ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, జీఎం ఆఫీసు సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే 7గని పై....

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే7 గనిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం అనే సింగరేణి నినాదంతో కార్మికులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ రావు, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ జగదీశ్వరరావు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్కే 8 డిస్పెన్సరీ లో.....

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే8 డిస్పెన్సరీలో



ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిస్ఫెన్సరీ ఆవరణంలో మొక్కలు నాటి, ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం అనే సింగరేణి నినాదంతో ఉద్యోగులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్త్ ఆఫీసర్ లోక్ నాథ్ రెడ్డి, శానిటరి ఇన్సెక్టర్ శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ లో పూర్వీకులు ఆదర్శం

**రెబ్బెన, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ లో మన పూర్వీకులు అవలంభించిన జీవన విధానాలను ఆదర్శంగా తీసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం బెల్లంపల్లి ఏరియా లోని ఖైరిగుర ఓ సి , ఏరియా హాస్పిటల్, గోలేటి సి హెచ్ పి అన్ని డిపార్ట్మెంట్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సమావేశాలు నిర్వహించారు. గోలేటి జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిఎం విజయ భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ ప్రధాన కారకం ప్లాస్టిక్ అని అన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించి మన వంతు పాత్రగా పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాములం కావాలన్నారు. పూర్వీకులు నిత్యావసరాల కోసం వినియోగించిన పాత్రలు, నిల్వ పెట్టెలు పర్యావరణ హితంగా ఉండేవని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడితేనే భావితరాలకు మంచి వాతావరణం అందించగలుగుతామన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు బయ్య మొగిలి, ఎస్ ఓ టు జి ఎం కె రాజమల్లు , ఏరియా ఇంజినీర్ రామనాధం, డీజీఎం(ఐ ఈ డి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ,ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల కేలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

## – ఆడే గజేందర్

**నేరడిగొండ జూన్ 5 సూర్య మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మండలంలోని కుంటాల(కే) గ్రామంలో గురువారం ఇందిరమ్మ లబ్ధిదారులకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే



గజేందర్ ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని గరీబులకు అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా చూస్తానని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కుంటాల మాజీ సర్పంచ్ గట్టు నారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆడే వసంత్, రాజశేఖర్ రెడ్డి, బద్దం పోతారెడ్డి, ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

# టైగర్ జోన్ జీఓను రద్దు చేయలాని జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కోనప్ప వినతి

**కాగజ్ నగర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ జోన్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో గత నెల 30-05-2025 నాడు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు జి.ఓ. నెం. 49 ను జారి చేసింది. అటవీ పరిరక్షణ ప్రయత్నాల ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకున్నప్పటికీ, ఈ జి.ఓ. జిల్లాకు చాలా విస్తృతమైన , హానికరమైన పరిణామాలను కలిగిస్తుందని ఎన్నో అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉంటుందని, మారుమూల, అటవీ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని దానిని దృష్టి లో ఉంచుకొని ఈ జీఓను టైగర్ జోన్ ను రద్దు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సెలవుల్లో ఉండటంతో అడిషనల్ కలెక్టర్ దీపక్ తీవారికి వినతిపత్రం అందించిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప.









# రైతులను ఇబ్బంది పెట్టద్దని కలెక్టర్ ఏ ఓ కు వినతి

## – బి ఆర్ ఎస్

**కాగజ్నగర్ ,జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** సిర్పూర్ (టీ) మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ రైతులను ఫారెస్ట్ అధికారుల నుండి ఆదుకోవాలని, అదేవిధంగా ఆటవి అధికారుల దౌర్జన్యాలను ఆపాలని లక్ష్మీపూర్ గ్రామ రైతులతో కలిసి కొమరం భీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం పాలనాధికారి ఏవో కి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ఎల్.శ్యామ్ రావు



# రేషన్ షాపుల ముందు ప్రజల పడిగాపులు

## ఒక రేషన్ కార్డు లబ్ధిదారునికి ఇచ్చేందుకు దాదాపు అరగంట సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

**కాగజ్నగర్ ,జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని సర్ సిల్క్ ఏరియాలో రేషన్ దుకాణాల వద్దఉదయం 9 గంటల నుండి రేషన్ కోసం లైన్లో వేచి ఉన్న ప్రజలు మూడు నెలల రేషన్ బియ్యం ఇదే నెలలో ఇస్తుండడంతో రేషన్ కార్డు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి జూన్ జూలై ఆగస్టు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండడం తో రేషన్ షాప్‌ల వద్ద బారులు తీరిన రేషన్ కార్డు లబ్ధిదారులు.ఒకే నెలలో మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తుండడంతో, రేషన్ కార్డ్ లబ్ధిదారుని వేలిముద్రలు, ఐరిస్ యంత్రం ద్వారా తీసుకోవడం వలన ఒక్క లబ్ధిదారునికి 15 నిమిషాల సమయం పడుతుందని డీలర్ తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు పంపిణీ చేయనున్నట్లు డీలర్ పేర్కొన్నారు.



# దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**కాగజ్నగర్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని అదిమ గిరిజన భూరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొమురంభీం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆదివాసుల రిలే నిరాహార దీక్ష ఈరోజు గురువారం ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా వారికి మద్దతు తెలిపిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప.










# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్ ,జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఈ రోజు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉసిరి, రావి, ఎగీశ, ఇర్కిఅల్లనేరేడు తదితర అటవీ జాతి మొక్కలు నాటిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రెవాల్, కాగజ్ నగర్ ఎఫ్డిఓ సుశాంత్ బోబ్డే, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి
## తిర్యాని అడవి శాఖ అధికారి శ్రీనివాస్

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తిర్యాణి అడవి శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం రోజున స్థానిక మండల కేంద్రంలోని అడవి శాఖ కార్యాలయం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా ప్లాస్టిక్ నిషేధించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వల్ల అనేక అనర్ధాలు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు.ప్లాస్టిక్ నుఆహారంగా తీసుకొని అనేక జీవాలు మృత్యువాత పడుతున్నాయని పేర్కొన్నారు. మూగజీవాలకు ప్లాస్టిక్కు అందించకుండా పర్యావరణాన్ని రక్షించే విధంగా ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడవి శాఖ అధికారులు ఇక్బాల్ మోహినుదిన్, భీమ్లా నాయక్, ఉజ్వల ప్రసాద్, శ్రీనివాస్ అడవి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పోలీసులు

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని తిర్యానీ పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీసులు మండల ప్రజల సహకారంతో మొక్కలు నాటారు. మండల ప్రజలంతా ప్రకృతి స్నేహిత వాతావరణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ రాథోడ్. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శివగౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సధస్సు కు భారీ స్పందన

**మంచిర్యాల టౌన్, జూన్ 5,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన భూ భారతి అమలు కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సధస్సుకు మంచిర్యాల మండలం లో అపూర్వ స్పందన వస్తుంది. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ధరణిని తీసేస్తాం అని హామీ ఇచ్చారు. ధరణి స్థానంలో భూ భారతి ని జూన్ 3 నుండి రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా ప్రారంభించింది. మంచిర్యాల మండలం లో భూ భారతి పై అవగాహన తో పాటు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.మంచిర్యాల మండలం లో ఏమార్వో రహపుతుల్లా మంచిర్యాల ఏరియాకు సంబందించిన దరఖాస్తులు ను పాత మంచిర్యాలలో స్వీకరిస్తుంటే,గర్మిళ్ల ఏరియాకు సంబంధించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ స్వప్న, ఆపరేటర్ కేదారేశ్వర దొరగారిపెల్లి లో స్వీకరిస్తున్నారు.గురువారం వరకు మంచిర్యాల ప్రాంతంలో 55 భూ సమస్య దరఖాస్తులు రాగా,గర్మిళ్ల ప్రాంతం లో 112 భూ సమస్య దరఖాస్తులు వచ్చాయని,ఈ రెవిన్యూ సదస్సు జూన్ 20వ వరకు కొనసాగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు.

## గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో బోనాల సంబరాలు

**చింతలమానేపల్లి, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామ శివారులో వెలిసి ఉన్న గ్రామ దేవత పోచమ్మ తల్లికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ధూప దీప నైవేద్యాలతో బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత పోచమ్మ తల్లికి చౌదరి ఓంకార్ (తండ్రి ఋషిశ్వర్) ట్రైన్ యాక్సిడెంట్ లో తన కాలువ కోల్పోయిన మానవత్వంతో తన సొంత ఖర్చులతో నూతనంగా పోచమ్మ ఆలయాన్ని నిర్మించి కోర్చిని గ్రామ పూజారి, కర్జవెల్లి గ్రామ పూజారి, గ్రామ పెద్దల, గ్రామస్తుల సహాయ సహకారాలతో గురువారం పోచమ్మ తల్లిని ప్రతిష్టాపించి పోచమ్మ మొక్కులను సమర్పించారు. ప్రతి ఏడాది వర్షాకాలం ఆరంభం గ్రామస్తులందరూ పిల్లాపాపలతో చల్లగా ఉండాలని, పంటలు బాగా పండాలని గ్రామ దేవత పోచమ్మ వద్ద బోనాల పండుగను ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తారు. ఓంకార్ తన సొంత ఖర్చులతో గ్రామ దేవత పోచమ్మ ఆలయాన్ని నిర్మించడంతో గ్రామస్తులు ఓంకార్ ను అభినందించారు.

## బెల్లంపల్లిలో సింగరేణి స్థలం కబ్జా నడి రోడ్డుపై ఆక్రమణ

**బెల్లంపల్లి, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శేషగిరి నగర్- నెంబర్ 2 ఇంక్లైన్ వెళ్ళే ప్రధాన రహదారిని అనుకొని ఉన్నన్న సింగరేణి స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేసి దర్జాగా షెడ్డు నిర్మిస్తున్నాడు. ఆ మార్గం గుండా వెళ్ళే సింగరేణి అధికారులకు ఈ ఆక్రమణ కనబడకపోవడం చర్చనీయాంశంగా మారింది. అంతే కాదు సదరు వ్యక్తి తన అధీనంలోకి తీసుకున్న సింగరేణి స్థలాన్ని సైతం లక్షలాది రూపాయలు చొప్పున విక్రయిస్తున్నట్లు కాలనీలో చర్చ జరుగుతుంది. పట్టణంలో ఏమూలన అనుమతి లేకుండా ఇల్లు నిర్మిస్తే కూల్చేస్తున్న మున్సిపల్ అధికారులకు ఈ ఆక్రమణ కానరాకపోవడంతో పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి మందమర్రి ఏరియా అధికారులు, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ అక్రమనను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యు సదస్సులు,విత్తన,షాపులు,ఎరువుల గోదాంలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం అర్లీ బి, లాండా సాంగ్వి, మావల మండలం సరస్వతి నగర్ , చందా,తంతోలి గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యు సదస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆర్లి బి గ్రామ పంచాయితీ లో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యు సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, గ్రామస్తులు దరఖాస్తులు ఏ సమస్య పై పెట్టుకున్నారు, ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నది, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించి, మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి భూ సమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ, ఈ సదస్సులో సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు, ధరఖాస్తు కోసం వచ్చే వారికి అవసరమైన ఏర్పాట్లు సమకూర్చాలని, హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తుల తీరును పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు . అనంతరం ఆర్లి బి లక్ష్మి ప్రసన్న ఫర్టిలైజర్ షాప్, బెల్లూరి శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్స్ సీడ్స్ షాపు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఉన్న ఎరువులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందనీ, నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. విత్తనాల సరఫరా, నాణ్యత, నియంత్రణ కోసం ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కలెక్టర్ వెంట తహిసిల్దార్ గోవింద్, మండల వ్యవసాయ అధికారి, తదితరులు ఉన్నారు.

## ప్రోటోకాల్ లో నిర్లక్ష్యం, సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

**జన్నారం, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రోటోకాల్ లో నిర్లక్ష్యం వహించారనే అభియోగంతో జన్నారం ఇన్చార్జి సెక్షన్ ఆఫీసర్ బాదావత్ శేషారాం ను గురువారం మంచిర్యాల ఎఫ్డిపిటి శాంతారామ్ ఆదేశాల మేరకు మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ ఆసీస్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా స్థానిక ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు కు మెమో ఇచ్చారు. జన్నారం ఇన్చార్జి ఎఫ్ఎస్ఓగా బాధ్యతలు చేపట్టి వారం రోజులు గడవకముందే సస్పెన్షన్ కు గురికావడం పట్ల సిబ్బంది గుండెల్లో గుబులు పట్టుకుంది. ఇటీవలే గడ్డం గూడా లో గిరిజనులు వేసుకున్న అక్రమ గుడిసెల వ్యవహారంలో జన్నారం బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను సస్పెన్షన్ చేసిన తర్వాత ఐదు రోజులకే జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతిని సైతం సస్పెన్షన్ చేశారు. ఈ స్థానంలో ఇన్చార్జి సెక్షన్ ఆఫీసర్ గా శేషారాం ను నియమించిన అతి తక్కువ సమయంలోనే అధికారులు సస్పెన్షన్ చేయడంతో ఏ క్షణాన ఏం జరగనుందో ననే భయంతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో డిఎఫ్ఓ శివ్ ఆసిస్ సింగ్ ను సంప్రదించగా విధుల్లో నిర్లక్ష్యం వహించడంతోనే శేషారాం ను సస్పెన్షన్ చేస్తూ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు కు మెమో ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత - ఎఫ్ ఆర్ వో శ్రీనివాస్

**జన్నారం, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఇందనపల్లి రేంజ్ కార్యాలయ ఆవరణలో రేంజ్ సిబ్బంది చెత్తాచెదారం తో పాటు ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మనం జీవించడానికి పర్యావరణం చాలా ముఖ్యమైందని, వాతావరణం అనుకూలంగా ఉండే విధంగా పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యావరణంలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం అన్నారు. మానవ మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరమని అన్నారు. ఈ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ లు హనుమంతరావు, రవికుమార్, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువులకు పెంచిన రేట్లు తగ్గించాలని వినతి

**జన్నారం, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్ :** పచ్చి రొట్టె ఎరువులకు పెంచిన రేట్లు తగ్గించాలని కోరుతూ గురువారం జన్నారం మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి సంగీతకు పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. వానకాలం సీజన్ లో పచ్చి రోటి ఎరువులు, జనములు, జిలుగు, పెసర్లకు ఒకేసారి మూడింతలు రేట్లు పెంచడం పట్ల మండల రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం ఏర్పడిందని, అదేవిధంగా రైతులు కల్లాల్లో వరి ధాన్యం తడిసి నష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన రేట్లు తగ్గించి గత సంవత్సరంలో ఉన్న పచ్చి రోటి ఎరువులు, జనుములు, జిలుగు రేట్లు కొనసాగించి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందని జన్నారం మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాలవత్ ప్రేమ్ సింగ్, బాణవత్ సంతోష్, జరుగురు మల్లయ్య లు ఉన్నారు

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం ఎస్సై మధుకర్.

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని ఎస్సై మధుకర్ అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మజురుద్దీన్ ఎంపీడీవో అంజన్ పాషా తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం అంటే మనల్ని మనం రక్షించుకోవడం అని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలంటే మొక్కలు నాటాలని నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడాలన్నారు వాతావరణ సమతుల్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు, తిరుమలరావు, జ్ఞానేశ్వర్, విజయ ప్రకాష్, వెంకటి, లాల్మా, ఎఫ్బి ఓ లు, అనిత, యశ్వంత్ రావ్, సిబ్బంది నజీర్,జమీర్ తదితరులు ఉన్నారు.

## నేర నిరూపణలో సిసి కెమెరాలు కీలకంగా పనిచేస్తాయి - ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం - బెల్లంపల్లి ఎసిపి రవికుమార్.

**బెల్లంపల్లి, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:**

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో గల కాల్ టెక్స్ ఏరియాలో సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా కాలనీ వాసులు, వ్యాపార సంస్థల యాజమాన్యం సహకారంతో 14 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూసీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక ప్రజాప్రతినిధులను, కాలనీ వాసులను ఎసిపి,సిఐ అఫ్జలుద్దిన్, స్థానిక ఎస్సై తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దిన్, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది మరియు కాల్ టెక్స్ ఏరియా ప్రజలు పాల్గొన్నారు.



# సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

## – కవిత నాయుడు జి.ఎం పర్సనల్ మేనేజర్ కి మెమోరం

**శ్రీరాంపూర్ జూన్ 05 సూర్య మేజర్ న్యూస్:** సులబ్ కార్మికుల చట్టబద్ధమైన హక్కుల కొరకు కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా ఐఎఫ్టియు సింగరేణిలో పనిచేసే సులబ్ కాంట్రాక్టు కార్మికుల హక్కులు సౌకర్యాల కొరకు గురువారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి రాసుద్దిన్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా టి. శ్రీనివాస్( ఐఎఫ్టియు) జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ( ఐఎఫ్టియు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పర్మనెంట్ కార్మికుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం సామూహిక మరుగుదొడ్లను నిర్మించింది. భూమి, నీరు, కరెంటు, నిర్మాణ ఖర్చులు మొత్తం సింగరేణి సంస్థవే అన్నారు. ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం ఒక కాంప్లెక్స్ కు 25000/- వేల రూపాయలు ఇస్తుంది. ఇందులో 15000/- వేల రూపాయలు సఫాయి కర్మ చారి వేతనం చెల్లిస్తుంది. ఫినయిల్, యాసిడ్, బ్లీచింగ్, పౌడర్, చీపుర్లు, బకెట్ల కు సుమారు నెలకు వెయ్యి రూపాయలు మెటీరియల్ ఇస్తుంది అంటే 16000/- రూపాయలు ఖర్చు అవుతుంది. ఇంకా 9000/- వేల రూపాయలు ఒక్క సులభ్ కాంప్లెక్స్ కు కమిషన్ గా సింగరేణి యాజమాన్యం ఇస్తుంది. సులభ్ సంస్థ లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ అని బయట ప్రపంచానికి ప్రచారం ఉంది. కానీ సింగరేణిలో సుమారు 220 సులబ్ లలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం జీ.వో మినహా చట్టబద్ధహక్కులు అమలు చేయడం లేదు కోట్లాది రూపాయలు లాభాలు వస్తున్నప్పటికీ సులబ్ కార్మికులకు బోనస్, ఈ పి.ఎఫ్ – ఈ.ఎస్.ఐ తదితర చట్టబద్ధ హక్కులు ఇవ్వకుండా, గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న జీ.వో లను అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తుంది. చట్టబద్ధహక్కులు అమలు చేయకుండా వీరు వాలంటరీ కార్మికులు అని కార్మిక చట్టాలు, హక్కులు, అమలు చేయడం జరగదు. అని సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ భూకాయిస్తోంది. సులబ్ కార్మికులు సింగరేణిలోని పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు లాగానే ఈ కార్మికులకు కూడా అన్ని రకాల చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి అన్నారు. సింగరేణి యాజమాన్యం సులబ్ సంస్థ దోపిడీకి సహకరిస్తున్నది. అని అన్నారు. సింగరేణిలో వివిధ డిపార్ట్ మెంట్లలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు లాగానే సులబ్ కార్మికులు కూడా పనిచేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం సులబ్ ఒక్క దానికి నెలకు 25000/- వేల రూపాయలు చెల్లిస్తుంది నెలకు 15000/- వేల రూపాయలు చెల్లిస్తుంది. నెలకు ఒక్క సులబ్ కాంప్లెక్స్ కు మెటీరియల్ కొరకు ఇచ్చే ఖర్చు 1000/- రూపాయలు మించదు. ఒక్క నెలకు సులబ్ కు 9000/- వేలు కమిషన్ గా సింగరేణి యాజమాన్యం ఇస్తున్నాయి సింగరేణి యాజమాన్యం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు 36% కమిషన్ గా పే చేస్తున్నది. సింగరేణిలో మిగతా కాంట్రాక్టర్లకు 10 శాతం మాత్రమే కమిషన్ ఇస్తుంది 36% కమిషన్ గా తీసుకుంటున్న సులబ్ యాజమాన్యం వేతనం తప్ప ఏ చట్టబద్ధ హక్కులు అమలు చేయడం లేదు. ప్రిన్సిపుల్ ఎంప్లాయర్ గా సింగరేణి యాజమాన్యం ఈ హక్కులను అమలు చేయకుండా సులబ్ సమస్త పట్ల ఉదారంగ వ్యవహరిస్తుంది. సులబ్ కార్మికుల చట్టబద్ధహక్కులకై అనేకసార్లు ఆందోళనలు మెమోరండాలు ఇచ్చిన యాజమాన్యం స్పందించలేదు. 2024 నవంబర్ లో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన సందర్భంగా సింగరేణి అధికారులు సులభ్ సంస్థను మార్చి మరో సంస్థకు ఇచ్చి కార్మిక హక్కులన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ హక్కుల అమలు కాలేదు. సులబ్ సంస్థ ను మార్చలేదు. కనుక ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సులబ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాం సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 16 వ తేదీ అనంతరం మేము అన్ని జి.యం. కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు సమ్మె చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ యు – ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం, సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్, బి అశోక్, గజ్జి మల్లేష్, ఎన్ సంజీవ్, కొండపల్లి శ్రీను, ఐ.వెంకన్న, ఎస్. భూమయ్య, ముత్యాల వెంకటేష్, మంతెన లక్ష్మయ్య, గణేష్ అజయ్, రాజేష్, వాసు, శరత్, రాజేశ్వరి, విజయ, మహేశ్వరి, రౌతు లక్ష్మి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# పొచ్చెర జలపాతంలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**నేరడిగొండ , బోథ్ .జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతంలో దూకి గురువారం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే తేజపూర్ గ్రామానికి చెందిన గడ్డం. నర్సారెడ్డి నర్సరెడ్డి(54)జలపాతం వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. గడ్డం నర్సిరెడ్డి మరణంతో తేజపూర్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పొచ్చెర జలపాతం వద్ద చర్యలు తీసుకోవాలి పాచ్చర జలపాతంలో ఇప్పటి వరుకు ఇలాంటి సంఘటనలు కోకొల్లలు, ఎప్పటికైనా ఫారెస్ట్ అధికారులు జలాపాతం దగ్గర గల ప్రమాదకర ప్రాంతాలలో కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# వృద్ధ రైతుపై దాడిని తీవ్రంగా ఖండించిన

## బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ లో జరిగిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో అధికారులకు తన సమస్య వివరించేందుకు వెళ్లిన వృద్ధ రైతుపై దాడి ప్రజాపాలనా పేరిట ప్రభుత్వం చేస్తున్న నియంత పాలనకు నిదర్శనమని బూత్ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మేడిచెల్మ ప్రవీణ్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజా పాలన నిజస్వరూపమని నాడు లగచర్లలో లంబాడి రైతన్నలపై బేడీలు వేసిన కాంగ్రెస్, నేడు ఖానాపూర్లో వృద్ధ రైతు మెడలు పట్టి ఈడ్చికెళ్ళిన ఘటనలను యావత్ తెలంగాణ సమాజం గ్రహిస్తుందనీ.. రైతుల గొంతు నొక్కే పాలన ఎన్నటికీ నిలబడదనీ అన్నారు . ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని. యావత్ రైతన్నల గుండెను గాయపరచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘటనపై రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

**లక్షెట్టిపేట, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్లో పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ.. పిటిషన్లను పెండింగ్ లో పెట్టకూడదని, పని నిమిత్తం స్టేషన్ కు వచ్చిన స%శీ%దర్శకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. డిసిపి వెంట సిఐ రమణమూర్తి ఉన్నారు.




# బడిబాట కార్యక్రమం నిర్వహించేందుకు రంగం సిద్ధం

**మంచిర్యాల క్రైమ్, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 6 నుండి 19 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామాలలోకి వెళ్లి బడిబాట కార్యక్రమం నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. నెల 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి అందులో భాగంగానే విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామాలలోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించి విద్యార్థులను తల్లిదండ్రులను మెప్పించేందుకు బడిబాట పట్టారు. గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ఉచిత పుస్తకాలు పంపిణీ, ఏడాదికి రెండు జతల దుస్తుల పంపిణీ, ఆంగ్ల మాధమాలలో విద్యాబోధన, మానసిక ఉల్లాసము, సృజనాత్మక కొరకు చిత్రలేఖనం, ఆటపాటలు, కంప్యూటర్ విద్య, ఉచిత ఆరోగ్య పరీక్షలు, అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పోటీ పరీక్షలు, పోటీలలో విజేతలకు బహుమతులు, లాంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని అవగాహన కల్పించి గతసంవత్సరం కంటే ఎక్కువ మంది విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలల్లో పండగ వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న చేస్తున్నారు.




# ప్లాస్టిక్ తో భవిష్యత్ తరాలకు పెనుముప్పు

**సారంగాపూర్, జూన్ 5, సూర్యా మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ తో భవిష్య తరాలకు పెన్నుముప్పు వాటిల్లుతుందని బాసర సర్కిల్ ఫారెస్ట్ చీఫ్ కంన్సర్వేటర్ శర్వానన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చించోలి (బి) గండి రామన్న అర్బన్ పార్కులో మొక్కలు నాటారు. విద్యార్థులు ఎన్జీవో సభ్యులతో కలిసి అర్బన్ పార్క్ సమీపంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ అంతం ప్రజల పంతం అనే నినాదంతో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నాగిని భాను, నిర్మల్ మార్కెట్ చైర్మన్ భూమారెడ్డి, సారంగాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,అటవీ క్షేత్ర అధికారి రామకృష్ణ,ఉప అటవీ క్షేత్ర అధికారి నజీర్ ఖాన్,డిఆర్ఓ సంతోష్ కుమార్,అటవీ సిబ్బంది విద్యార్థులు ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు మానవ మనుగడకు దోహదపడతాయి

**సోన్, జూన్ 5 సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కడ్తాల్ ఉన్నత పాఠశాలలో అమ్మ పేరిట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఎం ఈ ఓ పరమేశ్వర్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు దోహదపడతాయని, భావితరం క్షేమంగా జీవించాలంటే మొక్కల్ని విరివిగా నాటాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ప్రవీణ్ కుమార్,లింబాద్రి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మందమర్రి, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో



గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ హాజరై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచి ప్రకృతిని కాపాడేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఈ దినోత్సవం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నదని అన్నారు. జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి, గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను, వాయు కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి తద్వారా పర్యావరణాన్ని పునరుద్ధరించడానికి చేపట్టవలసిన అత్యవసర చర్యల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని, నేడు మనం పర్యావరణ పరిరక్షణ పట్ల మన సమిష్టి బాధ్యతను గుర్తు చేసుకునే రోజుగా పాటిస్తున్నామని అన్నారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మిషన్ లైఫ్ (లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృక్షారోపణ అభియాన్ 2025- "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా సామూహిక చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగాన్ని ముఖ్యంగా



ఒక్కసారి వాడి పారేసే వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించి, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు, ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడలని, ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులకు బదులు కాగితపు వస్తువులను వాడాలని, సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ బాటిల్ల వినియోగం తగ్గించి స్టీల్ బాటిల్లను వినియోగించాలని, పదార్థాలని నిలువ ఉంచుకునేందుకు ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం లాంటివి చేయడం వలన నేడు జరుపుకుంటున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి, పర్యావరణ సారధ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉంటామని మనమంతా కలిసి పర్యావరణహితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, మరింత సుస్థిరమైన భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పర్యావరణ సెల్ అధికారి వెంకటరెడ్డి, అటవీ అధికారి రమణారెడ్డి, డివైపిఎం మైత్రేయ బందు, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుబీర్ తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన

### - ఎస్ జె డబ్ల్యు హెచ్ సి

**కుబీర్,జూన్ 05,సూర్య మేజర్ న్యూస్:** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున,ఉన్నత విద్యా చదువులు చదవాలని ఆసక్తి



గల అభ్యర్థులు కులం,పుట్టిన తేదీ,ఆదాయం,రెసిడెన్సి వలు ధ్రువ పత్రములకు మీ సేవలో అప్లై చేసుకోగా,వాటిని వెంటనే పరిశీలించి విద్యార్థుల అభ్యున్నతికై సహకరించాలని కుబీర్ తహసిల్దార్ మామిడి శివరాజ్ కు వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ విద్యార్థుల అభ్యున్నతికై వెంట వెంటనే పరిశీలించి, అర్హులకు కావలసిన సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా జాదవ్ సంతోష పటేల్,అలికే దత్తాత్రి,సూది పీరాజి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకుని జన్మదిన వేడుకలు

**కుబీర్, జూన్ 05, సూర్య మేజర్ న్యూస్** కుబీర్ మండల బిజెపి గిరిజన నాయకులు పండిత్ జాదవ్



జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి,ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాసర జడ్పీటీసీ రమేష్,ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్,కుబీర్ మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి ఉన్నారు.

## డీసెట్ ప్రవేశ పరీక్షలో భైంసా వాసికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**భైంసా టౌన్,జూన్ 05,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీసెట్ 2025 ఫలితాల్లో తెలుగు మీడియం విభాగంలో భైంసా పట్టణానికి చెందిన గృహిణి తక్కలపల్లి హారిక ఎలాంటి కోచింగ్ లేకుండా ఇంటివద్ద చదువుకొని 77 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## బదలీపై వెళుతున్న అధికారికి ఘనంగా సన్మానం

**మందమర్రి, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఐఈడి డిజిఎం గా విధులు నిర్వహించిన పి రాజన్న మందమర్రి నుండి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఉన్నతాధికారులు కలిసి ఏరియా జిఎం జి దేవేందర్ రాజన్నను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎం జి దేవేందర్ అధ్యక్షతన ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి పని చేసిన చోటి నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా పి రాజన్న మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఈ %డ% ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా రక్షణ అధికారి రవీందర్ జనరల్ మేనేజర్ కార్యాలయం, అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు, అధికారులు, పాల్గొన్నారు.




# కేకే ఓసి ప్రాజెక్టులో 3 క్యూబిక్ మీటర్ల శవల్స్ ప్రారంభం

### - సమర్థవంతమైన ఉత్పత్తికి కట్టుబడి పని చేయాలి ఏరియా జిఎం జి దేవేందర్

**మందమర్రి, జూన్ 5, సూర్య మేజర్ న్యూస్** ఉద్యోగులు, యాజమాన్యం కలిసి భద్రతతో కూడిన, సమర్థవంతమైన ఉత్పత్తికి కట్టుబడి పని చేయాలని ఏరియా జిఎం జి దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలోని కళ్యాణిఖని ఓపెన్కాస్ట్ ప్రాజెక్టు ( కేకే ఓసిపి) లో గురువారం 3 క్యూబిక్ మీటర్ల శవల్స్ను ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ కొత్త శవల్స్ పరిచయం వల్ల ప్రాజెక్ట్ లో త్వరితగతిన ఉత్పత్తి పెరుగుతుందని, ఇది సంస్థ యొక్క లక్ష్యాలను చేరుకునే దిశగా పెద్ద అడుగు అని తెలిపారు. ఈ విజయానికి బృందంగా పని చేసిన ఇంజినీరింగ్, ఆపరేషన్ సిబ్బందిని



ఆయన అభినందించారు. ఈ శవల్స్ యొక్క ఒక్కదాని అంచనా విలువ సుమారు కోటి డెబ్బై ఒక లక్షల తొంభైరెండు వేల నాలుగు వందల యాభై ఎనిమిది (1,71,92,458) రూపాయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, కేకే ఓసిపి ప్రాజెక్టు అధికారులు ఎం మల్లయ్య, ఏరియా ఇంజినీర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎన్ వెంకట వంశీధర్, మేనేజర్ కె రామరాజు, సిఎంఓఏఐ మందమర్రి అధ్యక్షులు ఎస్ రమేష్ , పిట్ సెక్రటరీ కుమారస్వామి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అఖిల్ రెబల్ మాతృమూర్తి లక్ష్మీ ని పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.** అప్సరా కాలనీ, నిర్మల్ టౌన్,మాజీ సోషల్ మీడియా అధ్యక్షుడు అఖిల్ రెబల్ మాతృమూర్తి అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఇంటికి



వచ్చి పరామర్శించారు.అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.మంత్రి తో పీవీ రమణ రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్, రాజు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్,రవి,తదితరులు ఉన్నారు.

## రిటైర్మెంట్ ఫంక్షన్ కి హాజరైన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి






**నిర్మల్ జూన్ 5, సూర్య మేజర్ న్యూస్.** నిర్మల్ దివ్య గార్డెన్ లో జరిగినటి రిటైర్మెంట్ ఫంక్షన్ వి. అశోక్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) సేవలు నిర్మల్ జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.